31

విషయము నెం. 174

విషయము:- భూ అధిగ్రహణము - వుడా - సర్వే నంబర్లు 44 నుంచి 47 వరకూ ఎ.23.44 సెంట్లు, మద్దిలపాలెం గ్రామములో స్కీము డవలప్‌మెంటు కొరకు - కట్టడములతో నిండియుండుట వలన - భూ అధిగ్రహణము మినహాయింపు గూర్చి.

oooo

విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ, రిజల్యూషన్ నెం.21, తే.28-2-80 ప్రకారం మద్దిలపాలెం గ్రామములో సర్వే నెంబర్లు, 44/2 నుండి 7, 45/1, 46/2 నుంచి 7 మరియు 47 గల భూమి ఎ.23.44 సెంట్లు, భూసేకరణ, అభివృద్ధి పథకము క్రింద తీర్మానము ప్రతిపాదించడమైనది. తే.28-1-83దీన డి.ఎన్. ప్రచురించడమైనది. ఈ భూమి 5ఎ ఎంక్వయిరీలో వుండగా భూ అధిగ్రహణమును, రిట్‌పిటిషను నం.10568/83 లో హైకోర్టులో చాలెంజి చేసిరి. సదరు రిట్‌పిటిషను తే.7-2-89దీన డిస్మిస్ చేసిరి. ప్రస్తుత సవరించిన భూ అధిగ్రహణ చట్టము ప్రకారం సదరు 4(1) ప్రతిపాదనలు రద్దయినవి.

భూ అధిగ్రహణ అధికారి వారి లేఖలో తే.25-10-91దీన తెలియచేయనగా, వీరు సదరు భూములను తనిఖీ చేసి, ఈ భూములలో పక్కా కట్టడములు నిర్మాణము జరిగినవనియు, అందుచే, తదుపరి చర్య నిమిత్తము, వుడా ఆదేశములు పంపమని కోరిరి.

ఈ భూములను, నగరాభివృద్ధి సంస్థ, ఉపాధ్యక్షులు వారు, ముఖ్యప్రణాళికాధికారి, కార్యదర్శి మరియు భూ అధిగ్రహణ అధికారి వారు తే.6-6-92దీన తనిఖీ చేసిరి. ఈ భూములలో చాలా వరకు, అచ్చటచ్చట మినహాపూర్తి కట్టడములతో నిర్మాణము జరిగినవని నిర్ధారించిరి. అందుచేత భూ అధిగ్రహణ మినహాయింపుకు ప్రతిపాదించిరి.

పై నుదహరించిన కారణములచే, సర్వే నంబర్లు, 44/2 నుంచి 7, 45/1, 46/2 నుంచి 7 మరియు 47 విస్తీర్ణము ఎ.23.44 సెంట్లుగల మద్దిలపాలెం గ్రామములోని భూములను, భూ అధిగ్రహణము నుండి మినహాయింపుకు, ఆమోదించవలసిందిగా, నగరాభివృద్ధి సంస్థ బోర్డు వారిని కోరడమైనది.

విషయము నెం. 174

మద్దిలపాలెం గ్రామములోని సర్వే నెం. 44/2 నుంచి 7 వరకు, 45/1, 46/2 నుంచి 7 వరకు మరియు 47 లోగల ఎ. 23.44 సెంట్ల భూమిని విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ భూఅధిగ్రహణం నుండి తొలగించుటకు తీర్మానించడమైనది మరియు విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ భూఅధిగ్రహణంలోగల స్థలములను అనధికారముగా అభివృద్ధి చేయువారిపై తగు చర్య తీసుకొనవలసినదిగా నగరపాలక సంస్థ వారిని కోరడమైనది.